## క్లుప్తంగా

### సీఎం జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వ

**ఉరవకొండ:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఉరవకొం డ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య అన్నారు. శనివారం మండ లంలోని రాకెట్ల తండా గ్రామంలో రూ.8 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎం పీ, మాజీ ఎమ్మెల్యే భూమి పూజ చేసి పను లను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు వేగవం తంగా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ చం ద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వైస్ ఎం పీపీ శ్రీనాథ్‌రెడ్డి, నరసింహులు, సర్పంచ్ శివమ్మ, కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, నాయకులు నాగరాజు, శీనా, శీనానాయక్, చంద్రనాయక్, హోసూరు, మధు, రాజు, ఆసీస్ పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు మృతి



నివాళులర్పిస్తున్న ఎంపీ రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వ

**ఉరవకొండ:** వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు క్యాన్సర్ బారిన పడి శని వారం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలో మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే విశ్వతో పాటు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ ఆస్పత్రికి వెళ్లి మృ తుడి కుటుంబీకులను పరామర్శించారు. అలాగే మృతదేహాన్ని ఉరవకొండ పట్టణం లోని ఓబులేసు స్వగృహానికి తీసుకొచ్చిన అనం తరం అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వతో పాటు ఎంపీ రంగయ్య, పార్టీ యువజన విభాగం జోనల్ చైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి పాల్గొ న్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వ తమ్మ, వైస్ ఎంపీపీలు శ్రీనాథ్‌రెడ్డి, నరసిం హులు, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ ఏసీ ఎర్రిస్వామి, సింగాడి తిప్పయ్య, నాయకులు ఆసిఫ్, వడ్లషే క్షావలి, జిలాన్, జాకీర్, వశికేరిమల్లి, రఘు రాములు, డైరెక్టర్ గోవిందు పాల్గొన్నారు.

### ఆర్బీకే, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం



వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

**కణేకల్లు:** మండలంలోని బెణికల్లు గ్రామంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్బీకే భవనం, రూ.20.80లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్ నూతన భవనాన్ని ప్రభుత్వ విప్ కాపు రామచం ద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్ర మంలో రాయదుర్గం ఏడీఏ లక్ష్మానాయక్, కణే కల్లు ఏఓ శ్రవణ్‌కుమార్, గౌని ఉపేంద్రరెడ్డి, భోజరాజనాయక్, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జేజేటీ మౌనిక, జేజేటీ ప్రభాకర్‌రెడ్డి, రామలిం గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరం రేపు

**వజ్రకరూరు:** మండల కేంద్రంలో సోమవారం గురుపౌర్ణమి వే డుకలను పురస్కరించుకుని గుంతకల్లుకు చెందిన గోపీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి నట్లు సర్పంచు మోనాలిసా శనివారం తెలి పారు. షిరిడీ సాయి దేవాలయం పక్కన ఉదయం 8 గంటలకు రక్తదాన శిబిరం ప్రారం భమవుతున్నారు. ముఖ్య అతిథులుగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ ఇన్ చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరవుతారన్నారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం

**డి హీరేహాళ్(రాయదుర్గం):** డి హీరేహాళ్ మం డల కేంద్రంలో నిర్మిస్తున్న పాండురంగస్వామి దేవాలయానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీ నర్ ఎం.వన్నూర్‌స్వామి రూ.10 వేల విరా ళాన్ని పార్టీ నాయకులతో కలసి శనివారం అం దజేశారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీ నర్ రాళ్ల తిమ్మారెడ్డి, పార్టీ నాయకులు సింగాడి జగదీష్, రహంతుల్లా, శివారెడ్డి, గవిసిద్ద, ఖాసీంపీరా పాల్గొన్నారు.

### పోలీసులకు ఫిర్యాదు

**వజ్రకరూరు:** మండలంలోని గడేహోతురు కురుబ వీధిలో శనివారం డ్రైనేజీ పనుల విష యమై దురుసుగా ప్రవర్తించిన గ్రామానికి చెం దిన సక్రప్పతోపాటు మరో ఇద్దరిపై పో లీసు లకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచు కె.సురేంద్ర తెలిపారు. పోలీసులు గ్రామానికి చేరుకు ని విచారణ చేపట్టారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



రాయదుర్గం రూరల్: మెచ్చిరి గ్రామంలో సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కూడేరు: గొటుకూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి



కళ్యాణదుర్గంరూరల్: లబ్ధిదారు గంగమ్మకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- 'జగనన్న సురక్ష'కు భారీ స్పందన

**రాయదుర్గం:** అర్హత ఉండి సంక్షేమ పథకం అం దలేదన్న మాట పేదోడి నోట వినిపించరాదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని, అందుకే జగనన్న సురక్ష లాంటి గొప్ప కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకొచ్చారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాత మీ–సేవా కేంద్రం వద్ద 2, 7 వ సచివాలయం పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదా రులకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాష, కమిషనర్ దివాకర్ రెడ్డి, ప్రత్యేకాధికారి నాగరాజు, స్థానిక వార్డు కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, బషీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవరెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తా క్‌తో కలసి ఆయన పలు రకాల ధ్రువీకరణ పత్రా లను పైసా ఖర్చులేకుండా అందించారు. ఈ సం దర్భంగా విప్ మాట్లాడారు. 99 శాతం హామీలు నెరవేర్చడంతో పాటు ఒక్క శాతం కూడా అర్హులు మిగిలిపోకూడదన్న లక్ష్యంతో జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారన్నారు. రాజకీయల్లో 40 ఏళ్ల ఇం డస్ట్రీ, 14 ఏళ్లు సీఎం అని గొప్పలు చెప్పుకునే చం ద్రబాబు హయాంలో ఒక్కటైనా ఇలాంటి పథకం చూశారా అంటూ విప్ ప్రశ్నించారు. 2014 ఎన్ని కల్లో అధికారం కోసం 610 తప్పుడు హామీలిచ్చి మోసం చేశాడన్నారు. పేదల తలరాత మార్చేలా సీఎం జగన్ రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుక లాంటి ఎన్నో బృహత్తర పథకాలను అమల్లోకి తీసుకొచ్చారన్నారు. ఈ పథకాలు ఇలాగే కొనసా గలంటే సీఎంగా జగన్ ఉండాలన్నారు. కార్య క్రమంలో కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, వన్నూర్‌స్వామి, బషీర్, డిష్ గోవిందు, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివ, జీ సత్యనారాయణ, ఓబ నాగరాజు, వాల్మీకి పవన్, గంగాధర ఆయా విభాగల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**రాయదుర్గం రూరల్:** మండలంలోని మెచ్చిరి గ్రామంలో సర్పంచ్ ఊలెమ్మ అధ్యక్షతన శని వారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమా నికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సా ర్‌సీపీ నాయకులు బోర్‌వెల్ నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ మారుతి, ఏఓ చిక్కణ్ణ, హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసార థులు పాల్గొన్నారు. అలాగేమండలంలోని జుంజు రాంపల్లిలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన జగ నన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, ఎంపీటీసీ సురేష్ , రేకులకుంట సర్పంచ్ ఎర్రి స్వామి రెడ్డి, మాజీ ఎంపీపీ కుమార్ స్వామి , సచి వాలయాల మండల కన్వీనర్ మురారి ఎంపీడీఓ కొండయ్య, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

**బొమ్మనహాళ్:** మండలంలోని నేమకల్లు గ్రామం లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధి కారులతో కలసి ఎంపీపీ పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నీలవేణి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, ఈఓపీఆ ర్‌డీ విజయమ్మ, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ పరమేశ్వర, ఎంపీటీసీ చిక్కణ్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్ర శేఖర్‌రెడ్డి, లోకేష్, జయరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మఘట్ట:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, నియోజక ప్రత్యేక అధికారి వరప్రసాద్, ఎంపీడీఓ నరసిం హమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, నోడల్ ఆఫీసర్ శంకర్, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీపీ భవాని, ఎంపీటీసీ సభ్యులు మారెక్క, గోవింద, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, ఏపీఎం కళానాయక్, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, నాయకులు ఖాజాహుస్సేన్, కేఎం రాజు, డీలర్ రామాంజినే యులు తదితరులు పాల్గొన్నారు.

**డి హీరేహాళ్(రాయదుర్గం):** డి హీరేహాళ్ మండల కేంద్రం తో పాటు మలపనగుడి గ్రామ సచివాలయాల వద్ద శనివారం నిర్వహించిన జగ నన్న సురక్ష కార్యక్రమానికి లబ్ధిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మం డల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాల యాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డీటీ బసవకుమార్, ఇన్‌చార్జ్ ఎం పీడీఓ బలరాముడు, సర్పంచులు లక్ష్మి, మల్లికా ర్జున, శ్రీనివాసరెడ్డి, నాయకులు తొండె వెంకటే శులు, సురేష్‌యాదవ్, ఖాసీంపీరా, సింగాడి మం జు తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి వద్దకే ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు**

**కళ్యాణదుర్గం:** సచివాలయాల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే 11 రకాల సేవల ధ్రువీకరణ పత్రా లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉచితంగా అంది స్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి అన్నారు. స్థానిక 8వ వార్డు సచివాలయంలో శని వారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంక టేశులు, డీటీ నాగరాజు, సీనియర్ నాయకుడు సు దీర్, కో ఆప్షన్ సభ్యుడు అప్జల్, నాయకులు చిన్నా, హబీబ్, ఉమేష్‌రెడ్డి, రోజ్లీరాజేష్, నట రాజ్, అడ్మిన్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం రూరల్:** సచివాలయాల ద్వారా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితం గా అందిస్తున్న 11 రకాల సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని బోరంపల్లి గ్రామ సచివాలయంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సాలోమాన్, సర్పంచు శోభారాణి, నాయకులు కృష్ణారెడ్డి, బలరాం, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే బోయలప ల్లిలో తహసీల్దార్ ఫణికుమార్, ఈఓఆర్డీ బాలాజీ, సర్పంచు దుర్గమ్మ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

**బ్రహ్మసముద్రం:** మండలంలోని వేపులపర్తిలో జగనన్న సురక్ష కార్యమం ప్రారంభించారు. కార్య క్రమంలో నోడల్ ఆఫీసర్, డ్వామా పీడీ వేణుగో పాల్ రెడ్డి , ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మం డల కన్వీనర్ బసవరాజు, తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ దాసానాయక్ సర్పంచ్ రంగప్ప, ఎం పీటీసీ బూసప్ప తదితరులు పాల్గొన్నారు,

**శెట్టూరు:** మండలంలోని పెరుగుపాళ్యం పంచా యతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. నోడల్ అధికారి నీలమయ్య, సచివా లయాల మండల కన్వీనర్ తిమ్మరాజు, జెడ్పీటీసీ మంజునాథ, పార్టీ మండల కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు పోస్ట్ రామకృష్ణ, ఎంపీడీఓ మైథిలీ, డిప్యూటీ తహసీ ల్దార్ మహేశ్వర రెడ్డి, ఈఓఆర్డీ రఘురామరావు, ఎస్ఐ యువారజ్, ఎంఈఓ శ్రీధర్, ఎంపీటీసీ లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

**కంబదూరు:** మండల కేంద్రంలోని సచివాలయం 1,2లో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులను అధి కారులు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ,రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, డీటీ గణేష్,స ర్వేయర్ మణికంఠ, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, రిజ్వాన్, కిరణ్, చంద్ర, పంచాయతీ కార్యదర్శులు అను రాధ, రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**కుందుర్పి:** మండలంలోని బసాపురం,అప్పిలేపల్లి పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ప్రత్యేక అధికారి రమేష్‌బాబు, జెడ్పీ టీసీ సభ్యుడు రాధాస్వామి, సర్పంచులు అతా వుల్లా, బొమ్మయ్య, ఎంపీపీ కమలమ్మ, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సచివా లయ మండల కన్వీనర్ ఈ.రాము పాల్గొన్నారు.

### ప్రజలకు ఉచితంగా సర్టిఫికెట్లు

**కూడేరు:** ప్రజలకు కుల, ఆదాయ, జనన,మ రణ, మ్యుటేషన్ , కుటుంబ, వివాహ, కౌలు రైతు కార్డులను ఉచితంగా అందజేస్తామని జెడ్పీ సీఈఓ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మండ లంలోని గొటుకూరులో జగనన్న సురక్ష స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి , ఎంపీపీ నారా యణ రెడ్డి, సర్పంచ్ ఆశాలత, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి ,పీఆర్ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్‌ఏఈ శేఖర్,ఏపీఓ తులసీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మురళి, పాల్గొన్నారు.

**బెళుగుప్ప:** మండలంలో జగనన్న సురక్ష కార్య క్రమం నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్, మం డల నోడల్ ఆఫీసర్ శంకరయ్య, ఎంపీపీ పెద్దన్న తహసీల్దార్ ఓబులేసు, సహకార సంఘ అధ్య క్షుడు శివలింగప్ప, సర్పంచ్ సాలిబాయి, ఎంపీ టీసీలు శకుంతలాబాయి, ఈశ్వర్, ఉప సర్పంచ్ పాతన్న, ఎంపీడీఓ రామచంద్ర, సర్పంచ్ రుద్రా నంద, ఎంపీటీసీ ప్రభావతి, హౌసింగ్ ఏఈ శివా రెడ్డి, వీఆర్‌ఓలు నాగేంద్ర, గోవిందు, పం చాయతీ కార్యదర్శి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

**వజ్రకరూరు:** మండలంలోని చాబాల గ్రామం లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్య దర్శి కమలపాడు వెంకటరె, మల్లెల జగీష్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, ఎంపీటీసీ పెన్నోబులేసు, సచివాలయ కన్వీనర్లు రామచం ద్ర, ఈశ్వరమ్మ, సేవాదళ్ మండల అధ్యక్షుడు వైద్యనాథరెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషా నాయుడు, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎం పీడీఓ విజయలలిత, ఈఓఆర్డీ సదాశివ తదిత రులు పాల్గొన్నారు.

**విడపనకల్లు:** మండలంలోని హంచనహాల్ గ్రామంలో జనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. జెడ్పీటీసీ హనుమంత , వెటర్నరీ జేడీ సుబ్రమణ్యం, తహసీల్దార్ ఈరమ్మ, వైస్ ఎం పీపీ రాకెట్ల పుష్పావతి, సర్పంచ్ కేసన్న, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### సబ్ రిజిస్ట్రార్‌పై విచారణ

**కళ్యాణదుర్గం:** కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ రామ్మో హన్ వ్యవహారంపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు గోప్యంగా విచారణ జరుపుతున్నారు. ఇటీవల కళ్యాణ దుర్గం సబ్ రిజిస్ట్రార్ బెళుగుప్ప మండలం నర సాపురం గ్రామానికి చెందిన రైతు అంజనేయులుకు చెందిన భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశారు. దీంతో ఆయన కుమారుడు నరేష్ పోలీసులు ఫిర్యాదు చేయ డంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్ ఏకపక్షంగా రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంపై రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మాధవి ఆ శాఖ ఐజీకి నివేదిక పంపినట్లు సమాచారం. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### తక్షణ సాయం అందజేత

**బొమ్మనహాళ్:** మండలంలోని దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన హరిజన వండ్రప్ప టీడీపీ ఇటీవల నిర్వహించిన భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రకు వెళ్లి మోతాదుకు మించి మద్యాన్ని సేవించి మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న సర్పంచ్ వన్నల్లి రామంజినేయులు, ఎంపీటీసీలు రామకృష్ణ, మనోహర్‌శెట్టి బాధిత కుటుంబ సభ్యులను శని వారం పరామర్శించారు. అనంతరం వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణసాయం రూ. 10 వేల నగ దును బాధిత కుటుంబానికి అందజేశార పీసీ కమిటీ చైర్మన్ నాగరాజు, అడవి రాముడు, వీరేష్, పాతప్ప, ముని, హరిజన వన్నూరుస్వామి, సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు పాల్గొన్నారు.

### నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

**విడపనకల్లు:** మండలంలోని పొల్తూరు సచివాల యం–1 పరిధిలో ఆదివారం రెండో రోజు గడగ డపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ కరణం పుష్పావతి శని వారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

### వైద్యులకు సన్మానం

**ఉరవకొండ:** వైద్య వృత్తి ఎంతో గొప్పదని, వైద్య దేవుడితో సమానమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం సీ జయకృష్ణ, కార్యదర్శి వాల్మీకి సురేంద్ర అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ కార్యాలయంలో ప్రభుత్వ సీనియర్ ఆయుర్వేదిక్ వైద్యాధికారి డాక్టర్ షఫీ, దంత వైద్య నిపుణుడు డాక్టర్ హర్షవర్ధన్, విశ్రాంత వైద్యుడు డాక్టర్ నారాయణస్వామిని క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి శ్రీరాములు, సభ్యులు గణేష్‌బాబు, సత్యనారా యణ, నాగేశ్వరావు, బాలచందర్, నాగభూషణం, లక్ష్మీనారాయణ, జయప్రకాష్ పాల్గొన్నారు.

### తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ

**కళ్యాణదుర్గం:** కుందుర్పిలో తెలుగు తమ్ముళ్లు బాహా బాహీకి దిగారు. గత నెల 27న టీడీపీ భవిష్యత్తుకు భరోసా యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. యాత్ర కుందుర్పి మండల కేంద్రంలో జరిగిన సమయంలో టీడీపీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గీయులు రాష్ట్ర పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యేల ముందే బాహా బాహీకి దిగారు. అనంతరం ఇరువర్గాలకూ సర్దిచెప్పి యాత్రను భారంగా కొనసాగించారు. అయితే శుక్ర వారం రాత్రి ఉమా వర్గీయులైన పార్టీ మండల కన్వీ నర్ ధనుంజయ, తిప్పేస్వామి, ఉన్నం వర్గీయులైన రామ్మూర్తి, పెన్నోబిలేశు, శరత్ దుర్భాషలాడు కున్నారు. ఇటీవల జరిగిన బస్సు యాత్ర 'మీ వల్లే డ్యామేజ్ అయ్యిందని...పార్టీ పరువు పోయిందం టూ...' ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ తోపులాడుకున్నారు. అనంతరం ఇరువర్గాలూ పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం.

# సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



కణేకల్లు: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



విడపనకల్లు: పొల్తూరులో 'గడప గడపకూ మన ప్రభుత్వం' నిర్వహిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

**కణేకల్లు:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృ ద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బెణికల్లు గ్రామంలో శనివారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు జేజేటీ మౌనిక, వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ రామలింగారెడ్డి, జేజేటీ నగేష్‌రెడ్డి మాజీ సర్పంచు జేజేటీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ శరభయ్యతో కలసి విప్ కాపు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సం క్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నన్నీ రోజులు ప్రజల గురించి పట్టించుకోని చంద్రబాబు నేడు ఆల్ ఫ్రీ అంటూ జనాలను నమ్మించే ప్రయత్నం చేస్తు న్నాడని మండిపడ్డారు అనంతరం జేజేఎం (జలజీ వన్ మిషన్) కింద పనులకు విప్ భూమి పూజ చేశారు. అలాగే రైతు దంపతులు బోయ లక్ష్మీ, ఆనం ద్ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకో వడంతో అనాథలైన వారి పిల్లలకు రెండు ఇంటి పట్టాలను విప్ అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, వైఎస్సా ర్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేం ద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధ వరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ భోజరాజనాయక్, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మం డల కార్యదర్శి ఆదినద్దురు చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీ ఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయ కులు భీమిరెడ్డి, సంగప్ప, సురేష్‌రెడ్డి, మనప్పాచారి, వేమన, హనుమంతరావు, యంద్రకాయల వన్నూరప్ప, చిన్న సర్మస్, జంబన్న తదితరులు పాల్గొన్నారు.

పొల్తూరులో గడగడపకూ ఘన స్వాగతం

**విడపనకల్లు:** మండలంలోని పొల్తూరు సచివాలయం –1 పరిధిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు, నాయకులతో కలసి ఇంటింటికీ సంక్షేమ పథకాల బుక్‌లెట్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. తాగు నీటి సమస్య పరిష్కరానికి హావలిగి గ్రామానికి దాదాపు రూ.7.40 కోట్లు నిధులు మంజూరయ్యాయ న్నారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి విలేకరుల సమావే శంలో మాట్లాడారు. జగన్ చేస్తున్న మంచిలో కూడా ప్రతిపక్షాలు చెడును వెతుకుతున్నాయని విమర్శిం చారు టీడీపీ, జనసేలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్ బీవీలారాణి, ఎంపీటీసీలు దాసరి లక్ష్మీదేవి, పాటిల్ విద్యాశ్రీ, శివ, షణుఖ గౌడ్, సుంకన్న, ఎంపీపీ కరణం పుష్పవతి, నాయకులు రాజశేఖర్, సొసైటీ చైర్మన్ శ్రీరాములు, డిష్ వెంకటే శులు, ప్యాపిలి ఎర్రిస్వామి, పి.నాగరాజు, ఎంపీడీఓ శ్రీనివాసులు, వివిధ శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**కుందుర్పి:** మండలంలో 11,500 మంది రైతులకు రూ.12.80 కోట్ల పంటల బీమా మంజూరు కావడాన్ని హర్షిస్తూ కరిగానిపల్లిలో శనివారం సీఎం జగన్‌మోహ న్‌రెడ్డి చిత్ర పటానికి రైతులు క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి,మాజీ సర్పంచ్ తిప్పే స్వామి, బూత్ కన్వీనర్ రాజన్న, సచివాలయ కన్వీనర్ గుగ్గుళ్ల వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

### చేపల వేటకు రెండు నెలల విరామం

**గుమ్మఘట్ట:** చేపల వేటకు రెండు నెలల పాటు ప్రభుత్వం విరామం ప్రకటించినట్లు చేపల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. జూలై 1 నుంచి ఆగస్టు మాసాంతం వరకూ చేపల వేటకు మత్స్యకారులు బీటీ ప్రాజెక్టులోకి, చేప పిల్లలను వది లిన చెరువుల్లోకి వెళ్లరాదన్నారు. రెండు నెలల పాటు చేపలు సంతానోత్పత్తి చేసుకుంటాయని, కావున చేపల వేటకు నిషేధం విధించామన్నారు. నిబంధన లను అతిక్రమించి మత్స్యకారులు చేపల వేటకు వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

**వజ్రకరూరు:** రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హెచ్.పద్మ సూచించా రు. శని వారం మండలంలోని చాబాల 1,2,3,4 అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఫుడ్‌స్టాక్ రిజిస్టర్, గర్భిణులు,చిన్నా రులు, బాలింతల ఇమ్యూనైజేషన్, ఈసీజీ రికార్డులను పరిశీలించారు. అనంతరం పోషికాహారం పంపిణీ, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కార్యకర్త లు, ఆయాలు పాల్గొన్నారు.

### ఇద్దరికి గాయాలు

**బొమ్మనహాళ్:** మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ శివా రులోని శ్రీనివాస్‌క్యాంప్ వద్ద రెండు ద్విచక్ర వాహ నాలు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన రాముడు ద్విచక్రవాహనంలో బళ్లారి వైపు నుంచి వస్తుండగా బళ్లారి సమీపంలోని ఎత్తినబూదేహాళ్‌కు చెందిన సంతోష్ అనే వ్యక్తి ఉద్దేహాళ్‌లో కూలి పనులు చూసుకుని స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వెళ్తం డగా శ్రీనివాస్‌క్యాంప్ వద్ద ఢీకొన్నారు. ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని బళ్లారి విమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కర్ణాటక మద్యం స్వాధీనం

**బొమ్మనహాళ్:** అక్రమంగా కర్ణాటక నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ శనివారం తెలిపారు. మండలంలోని దేవగిరి గ్రామానికి చెందిన వడ్డె రాజు అనే వ్యక్తి బళ్లారి నుంచి అక్రమంగా మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా బొమ్మన హాళ్ చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేశామన్నారు. 63 (90ఎంఎల్) మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.